






# తెలంగాణ క్యాపిటల్

TELANGANA CAPITAL
EXCLUSIVE

15.07.2024
సోమవారం

www.telanganacapitalnews.com


# పుట్టగొడుగుల్లా.. అకాడమీలు

హైదరాబాద్‌లోనే కాదు కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు కొత్త దందాకు తెరలేపాయి. ఇంటర్ తరగతులు నడుపుతూనే ఇంటర్ బోర్డు అనుమతులు లేకుండా అకాడమీ పేరుతో తరగతులు నిర్వహిస్తున్నారు. నీట్, జేఈఈ, ఎంసెట్ పేరుతో కోచింగ్ ఇస్తామని చెబుతూ లక్షల రూపాయల వివిధ కోర్సుల పేర తల్లిదండ్రుల నుండి దండుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా రహస్యంగా అపార్ట్మెంట్స్‌లో తరగతులూ నడుపుతూ సరైన వసతులు కల్పించకుండా డే స్కాలర్ కోసం ఒక ఫీజు, హాస్టల్స్ కోసమైతే మరొక ఫీజు వసూలు చేస్తున్నారు.

- తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్/వరంగల్




## కళాశాల అనుమతితో అకాడమీల ఫీజుల దోపిడీ

“

2

హైదరాబాద్ మహానగరంతో పాటు ప్రధాన నగరాల్లో అనేక రకాల పేర్లతో రాష్ట్రంలో 600 పైగా అకాడమీలను నడుపుతూ లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తున్నారు. కోచింగ్ సంబంధించి సరైన అనుమతులు లేకుండా ప్రభుత్వానికి చెల్లించే ట్యాక్సులు కోట్ల రూపాయలు గండి కొడుతున్నారు. తల్లిదండ్రులు కూడా ఆశలు చూపి వారి ఆశలనే పెట్టుబడిగా కోట్ల రూపాయలు దండుకుంటున్నారు.

### కళ్ళు మూసుకుంటున్న ఇంటర్ బోర్డు

జూనియర్ కళాశాల అని పేరు పెట్టుకుంటే కళాశాల అనుమతులు, సిబ్బంది, లెక్చరర్లు, ఫైర్ సేఫ్టీ, శానిటేషన్, అధ్యాపకులు అంటూ వివిధ సెక్షన్ల అనుమతులు కావాలంటే 3 లక్షల వరకు పర్మిషన్ కోసం ఖర్చు అవుతుంది. కొర్పొరేట్ కళాశాలలు ఈ ఫీజును తప్పించుకోవడానికి ఎక్కడా బోర్డు లేకుండా అపార్ట్మెంట్స్‌లో అకాడమీ పేరుతో తరగతులు నడిపి కోచింగ్ పేరుతో కోట్లు దండుకుంటున్నారు. కనీసం సరైన సౌకర్యాలు కల్పించకుండా వందలాది మందిని పెట్టి వెలుతురు లేని, గదులు ఇరుకుగా ఉండే వాతావరణంలో పిల్లలకు తరగతులు నిర్వహిస్తున్నారు.



## బంగారు మైసమ్మకు బోనాలు


**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ఆషాడమాషంలో తమ ఆరాధ్య దేవతలను పూజించటం పరిపాటే. ఈ సందర్భంగా ఆదివారం రోజున సిరిసిల్లలోని బతుకమ్మ ఘాట్ వద్ద గల బంగారు మైసమ్మ ఆలయంలో దోబీఘాట్ రజక సభ్యులు బంగారు మైసమ్మ తల్లికి బోనం నైవేద్యంగా సమర్పించి, జోడు ఆటలతో మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా పడి,పాడి పంటలు మంచిగా పండాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని మైసమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ వేడుకలో ధోబిఘాట్ రజక సభ్యులు అక్కరాజు శ్రీనివాస్, దండు శ్రీనివాస్, తిరుపతి, బాలయ్య, శ్రీనివాస్, పర్శరాములు, కిషన్, సాయి కిషన్, సత్తయ్య, భూమాయ్య, దేవయ్య, మల్లికార్జున్ లు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.





## ఆకట్టుకుంటున్న చిలాపూర్ రహదారి

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి: ఎరుపంటే రక్తమనకుంటాం.. డేంజర్ అంటూ భయపడిపోతాం.. కానీ ఆ ఎరుపు కంటికి ఇంపు కూడా... ఎరుపు పూలను చూస్తుంటే... అలాగే చూస్తూ ఉండిపోవాలనిపిస్తుంది. అదే రహదారికి ఇరువైపుల ఎరుపురంగు పూలు గుత్తులు గుత్తులుగా విరగపూయడం... ఎర్రనిపూల మధ్య రయ్యి దూసుకుపోతే... ఎలా ఉంటుంది... మనస్సు పులకరించి పోదు... ఇది అలాంటి సన్నివేశమే మరి... ఇది బెజ్జంకి నుండి చీలాపూర్ రోడ్డు వెళ్ళే రహదారి... ఈ రహదారిలో వెళ్ళే వారు సదతీరేందుకు... ఇరువైపుల పాలకులు మొక్కలు నాటారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా... ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు... ఆ చెట్లు పూతకొచ్చాయి. ఎర్రరంగు పూలు గుత్తుగుత్తులుగా విరగపూసి... ఇదిగో దారి మొత్తం ఎరుపురంగును పరిచేశాయి. ఈ దారిగుండా పయానించే వారు... చుట్టు పచ్చని పొలాలు... మధ్యలో నల్లని తారు రోడ్డు... రోడ్డుకు ఇరువైపుల ఎర్రని పూలతో దర్శనమిస్తున్న చెట్లను చూసి మురిసిపోతున్నారు. ప్రకృతమ్మ ఒడిలో పులకరిస్తున్నారు. అవసరం లేకున్నా... ఈ రహదారిలో పయనిస్తూ... అలౌకిక ఆనందాన్ని పొంతున్నారు... సో... మనం కూడా ఓ సారి ఆ దారిలో పయనిద్దాం.... ప్రకృతిని పలకరించి... అమ్మ ఒడిలో పులకరిద్దాం.










# పుట్ట గొడుగుల్లా అకాడమీలు

**కళాశాల అనుమతితో అకాడమీల ఫీజుల దోపిడీ**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్/వరంగల్:** హైదరాబాద్‌లోనే కాదు కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు కొత్త దందాకు తెరలేపాయి. ఇంటర్ తరగతులు నడుపుతూనే ఇంటర్ బోర్డు అనుమతులు లేకుండా అకాడమీ పేరుతో తరగతులు నిర్వహిస్తున్నారు. నీట్, జేఈఈ, ఎంసెట్ పేరుతో కోచింగ్ ఇస్తామని చెబుతూ లక్షల రూపాయల వివిధ కోర్సుల పేర తల్లిదండ్రుల నుండి దండుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా రహస్యంగా అపార్ట్మెంట్స్‌లో తరగతులూ నడుపుతూ సరైన వసతులు కల్పించకుండా డే స్కాలర్ కోసం ఒక ఫీజు, హాస్టల్స్ కోసమైతే మరొక ఫీజు వసూలు చేస్తున్నారు.

*హైదరాబాద్ మహానగరంతో పాటు ప్రధాన నగరాల్లో అనేక రకాల పేర్లతో రాష్ట్రంలో 600 పైగా అకాడమీలను నడుపుతూ లక్షలాది రూపాయలు వసూళ్ల చేస్తున్నారు. కోచింగ్ సంబంధించి సరైన అనుమతులు లేకుండా ప్రభుత్వానికి చెల్లించే ట్యాక్సులు కోట్ల రూపాయలు గండి కొడుతున్నారు. తల్లిదండ్రులు కూడా ఆశలు చూపి వారి ఆశలనే పెట్టుబడిగా కోట్ల రూపాయలు దండుకుంటున్నారు.*

### కళ్ళు మూసుకుంటున్న ఇంటర్ బోర్డు

జూనియర్ కళాశాల అని పేరు పెట్టుకుంటే కళాశాల అనుమతులు, సిబ్బంది, లెక్చరర్లు, ఫైర్ సేఫ్టీ, శానిటేషన్, అధ్యాపకులు అంటూ వివిధ సెక్షన్ల అనుమతులు కావాలంటే 3 లక్షల వరకు పర్మిషన్ కోసం ఖర్చు అవుతుంది. కార్పొరేట్ కళాశాలలు ఈ ఫీజును తప్పించుకోవడానికి ఎక్కడా బోర్డు లేకుండా అపార్ట్మెంట్స్‌లో అకాడమీ పేరుతో తరగతులు నడిపి కోచింగ్ పేరుతో కోట్లు దండుకుంటున్నారు. కనీసం సరైన సౌకర్యాలు కల్పించకుండా వందలాది మందిని పెట్టి వెలుతురు లేని, గదులు ఇరుకుగా ఉండే వాతావరణంలో పిల్లలకు తరగతులు నిర్వహిస్తున్నారు. అక్కడ సరిపడా టాయిలెట్స్ వసతి కూడా ఉండదు. పైగా ఆ అకాడమీలోనే వారు పబ్లిష్ చేసిన పుస్తకాలే కొనుక్కోవాలంటూ ఒత్తిడి చేసి వాటి ద్వారా మరింత తల్లితండ్రుల నుంచి దోచుకుంటున్నారు. అకాడమీలు అంటే ఉదయం, సాయంత్రం మాత్రమే ట్యూషన్ చెప్పాలి. కానీ నీట్, జేఈఈ, ఎంసెట్ కోచింగ్ అంటూ, ఇదివరకు మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను బూచీగా చూపి తమ అకాడమీ అయితే మంచి ర్యాంకు వస్తుందని ప్రచారం చేస్తున్నారు. దీనికోసం మార్కెటింగ్ బృందాలు, పిఆర్‌ఓలు, స్కాలర్ షిప్ టెస్టులు, రాయితీలు అంటూ ప్రచారం ఊదరగొడుతున్నారు. అకాడమీల పేరుతో కార్పొరేట్ కళాశాలలు ఇన్ని చేస్తున్న ఇంటర్ బోర్డు అధికారులు మాత్రం కళ్ళు అప్పగించి చూస్తున్నారు తప్ప తనిఖీలు చేసి చర్యలు తీసుకోవడం లేదు.

### లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ..

ఈ అకాడమీలు ప్రచారానికి ఎక్కడా తీసిపోకుండా దేశంలో ఏ అకాడమీలో ర్యాంకులు వచ్చిన తమదే అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ఈ ర్యాంకులను టీవీలు, పత్రికలు మాత్రమే కాకుండా పెద్ద పెద్ద హోర్డింగ్స్ పెట్టి వాటి ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఏదో ఒక్క ఇంటర్ కాలేజీ తమ కళాశాలగా పెట్టుకొని అకాడమీలో తరగతులు చెప్పి కనీసం తల్లిదండ్రులకు ఏ కళాశాల నుండి హాల్ టికెట్ వస్తుందో కూడా చెప్పకుండా వారిని మోసగిస్తున్నారు. అకాడమీలో సీట్లు సాధించాలంటే ఫీజులో రాయితీలు ఇస్తామని దీనికోసం ఆన్ లైన్‌లో స్కాలర్ షిప్ టెస్టు అని ముందే జాయిన్ అయితే రాయితీ, సీట్లు అయిపోతున్నాయని ప్రచారం చేస్తూ ముందుగానే ఫీజు వసూలు చేస్తున్నారు. ఇక లాంగ్ టర్మ్, షాట్ టర్మ్ పేరిట, డే స్కాలర్ అయితే 2 లక్షలు, రెసిడెన్షియల్ అయితే 4 లక్షల వరకు ఫీజులు పెంచి నిర్బంధంగా వసూళ్ల చేస్తున్నారు.

### మానసిక ఒత్తిడిలో విద్యార్థులు

అయితే, ఈ అకాడమీలో చదివే విద్యార్థులకు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 12 వరకు పాఠాలు, టెస్టులు, రివిజన్, అంటూ విద్యార్థులని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారు. వీరికి సెలవులు, పండుగలు ఏమి ఉండవు ఎంబీబీఎస్, ఐఐటీలు, అడ్మిషన్లు రావాలంటే కష్టపడి చదవాలనే ట్యాగ్ లైన్ పెట్టి వారిలో మానసికంగా ఒత్తిడి పెంచుతున్నారు. ఈ ఒత్తిడి తట్టుకోలేక అకాడమీలలో విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్న పరిస్థితి ఉంది.

ఇందుకు శ్రీ చైతన్య, నారాయణ, ఎస్‌ఆర్, ఏకశిల, అకాడమీలు మంచి ఉదాహం‌ణ. అందుకే ఈ అకాడమీలను కట్టడి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఈ విద్యా సంవత్సరమైన ఇంటర్ బోర్డు తనిఖీలు నిర్వహించి అక్రమ పద్ధతిలో నడుస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలి. వీటన్నింటినీ ఇంటర్ బోర్డు పరిధి లోకి తెచ్చి ఫీజుల నియంత్రణ చేయాలి. కోచింగ్ పేరుతో మానసికంగా వేధింపులకు గురి చేయకుండా ప్రత్యేక చట్టం చేయాలి. తల్లిదండ్రులకు ఆశలు చూపి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలను బ్లాక్ లిస్టులో పెట్టి మరే ఇతర అనుమతులు ఇవ్వకుండా నిషేధించాలి. అప్పుడే ఈ దందా బంద్ అవుతుంది.

### ప్రైవేట్ కళాశాలల ఏజెంట్లుగా డిఐఈఓలు

ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల డిఐఈఓలు ప్రైవేట్ కళాశాలల ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రైవేట్ కళాశాలల పై ఫిర్యాదులు వస్తే వాటితో అక్కడి సూపరింటెండెంట్ లేదా ఏఓలతో భ్యారం చేసుకుని ప్రైవేట్ కళాశాలల పై వచ్చే ఫిర్యాదులను చెత్తబుట్టలో వేస్తున్నారు. ఈరెండు జిల్లాల్లో డిఐఈఓ కార్యాలయాల్లో ఏసీబీ తనిఖీలు చేస్తే అధికారుల అవినీతి మొత్తం బహిర్గతం అవుతుంది. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ ఈ రెండు జిల్లాల కార్యాలయాల సిబ్బందిని మార్చాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.






# పంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలి

**ప్రభుత్వ విప్‌కి వినతిపత్రం సమర్పణ**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రామపంచాయతీ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు ఎన్నో ఏండ్లుగా పని చేస్తున్నప్పటికీ గత ప్రభుత్వం ఎంపిడబ్లూ వ్యవస్థను తీసుకు వచ్చి కార్మికులను ఎన్నో ఇబ్బందులకు గురిచేసింది జీవో నెంబర్ 51 వలన జిపి కేటగిరీలు రద్దు కాబడి అన్ని పనులు చేయాలనే నియమం వలన ఎందరో కార్మికులు అనుకోని ప్రమాదాలు ఎదుర్కొని మరణించడం కూడా జరిగిందన్నారు.మరణించిన కుటుంబాలకు ఎలాంటి భీమా సౌకర్యాలు కల్పించలేదని,కార్మికులందరు ప్రతిరోజు మురుగు నీటి కాలువలు తీయుట,గ్రామంలో చనిపోయిన జంతుకళేబరాలు తొలగించుట ఈ రకమైన గబ్బు, మురుగు పనులు చేయుట వలన ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని,కారోబార్, బిల్ కలెక్టర్లు పెన్నుపట్టి పనిచేసే వారు పారపట్టి పనిచేయడమంటే ఎందరో చదువుకున్నవారు ఈ వ్యవస్థ నుండి తప్పుకుంటున్నారని,ఇకనైనా మళ్ళీ పాత కేటగిరీల ప్రకారం పనులు చేయించి కారొబార్లను అసిస్టెంట్ కార్యదర్శిగా ప్రమోషన్ ఇచ్చి ,కార్మికులందరిని పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించలన్నారు. హెల్త్ కార్డులు ఇచ్చి,జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని విప్ ని కోరారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు,గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కన్వీనర్ దుంద్రపెల్లి రవీందర్, ఇ.దేవయ్య, కె.నాగరాజు,కె.గున్నయ్య, ఎ.ఎల్లయ్య, రమేష్, రాజేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు ప్రేరేపించిన నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గంబీరావుపేట:** దళిత యువకుడు తుడుం శ్రీనాథ్ ఆత్మహత్యకు ప్రేరేపించిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన మృతి పై సమగ్రమైన విచారణ జరిపించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రబెల్లి నాగరాజు రాష్ట్ర పోలీసు అదికారులను డిమాండ్ చేశారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో దళిత యువకుడు తుడుం శ్రీనాథ్ భౌతిక దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.అనంతరం నాగరాజు మాట్లాడుతూ శ్రీనాథ్ ఆత్మహత్యకు ముఖ్య కారణం ఆరు సంవత్సరాలు వాడుకొని ఆర్థికంగా లబ్దిపొంది పథకం ప్రకారం పిలిచి అమ్మాయి అన్నయ్య బెందల వెంకట సాయి మరియు ఆయన స్నేహితులు సోమశేఖర్, గజిబిజిగారి గాంధీ లు కలిసి తీవ్రంగా దాడి చేయడం కాకుండా అవమానించడంతో తట్టుకోలేక గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పునుకొనగా శ్రీనాథ్ ఈ నెల పన్నెడవ తేదీ రాత్రి గాంధీ హాస్పిటల్లో తుదిశ్వాస విడవడం జరిగిందని అన్నారు.నిందుతులను వెంటనే అరెస్ట్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు.

## ఘనంగా బోనాల పండుగ







**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి:** ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం బెజ్జంకి మండల కేంద్రంలో యాదవ సంఘం మరియు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గ్రామదేవతలకు బోనాలను చేసినారు. డప్పు చప్పులతో పలువురు మహిళలు బోనం ఎత్తుకొని గ్రామ పురవీధుల గుండా వెళ్లి పోచమ్మ, ఎల్లమ్మ తల్లి గ్రామదేవతలకు బోనాలను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో బోనాలను నిర్వహించడం జరుగుతుందని, తమకు అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలని, అంటువ్యాధులు ప్రబలవద్దని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, వర్షాలు బాగా కురవాలని గ్రామ దేవతలను కోరుతామని తెలిపారు. బోనాల కార్యక్రమంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.



# నూతన సబ్ స్టేషన్ల కోసం వినతి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ :**వేములవాడ నియోజకవర్గలోని పలు మండలాల్లో నూతన సబ్ స్టేషన్ల మంజూరి కొరకు మరియు సబ్ స్టేషన్ల అప్ గ్రేడ్ కొరకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను ఆదివారం జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కలిశారు. వేములవాడ రూరల్ అర్బన్ మండలాల పరిధిలోని నూకలమర్రి, రుద్రవరం గ్రామాల్లో నూతన 33/11 KV నూతన సబ్ స్టేషన్ లను మంజూరు చేయవలసిందిగా విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్కని కోరారు. అలాగే రుద్రంగి మండల కేంద్రంలోని 33/11 KV, నెరేళ్ళ లోని 33/11 KV చందుర్తి మండలం జోగాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద గల సబ్ స్టేషన్ లను 132/33 KV సబ్ స్టేషన్ లుగా అప్ గ్రేడ్ చేయవలసిందిగా కోరారు.లో వోల్టేజ్ ,ఓవర్ లోడ్ కారణంగా రైతులు ,ప్రజల లకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు నూతన సబ్ స్టేషన్ మంజూరు తో పాటు,కొన్ని సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయవలసిందిగా కోరారు. దీనికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. త్వరలోనే నూతన సబ్ స్టేషన్ మంజూరు తో పాటు, అప్ గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చారు.

# కరెంట్ షాక్‌తో రెండు ఆవులు మృతి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, చందుర్తి:** చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన లక్ష్మణ్ అనే రైతుకు చెందిన రెండు ఆవులు కరెంట్ షాక్ తో మృతి చెందాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో కరెంటు వైర్లు రెండు ఆవులపై పడి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాయి. ఆవుల విలువ సుమారు రెండు లక్షల వరకు ఉంటుందని బాధిత రైతు లక్ష్మణ్ తెలిపారు. లక్ష్మణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## రాజన్నను దర్శించుకున్న ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** కుటుంబ సమేతంగా ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్ ఎం వెంకటేశ్వరరావు వేములడా రాజన్న ను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసినారు.అనంతరం కోడె ను కట్టి మొక్కు చెల్లించుకున్నారు. నాగిరెడ్డి మండపంలో చైర్మన్ దంపతులకు ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించారు. వీరి వెంట ఏ ఈ ఓ లు బ్రహ్మన్న శ్రీనివాస్, ప్రతాప నవీన్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఆలయ పరిరక్షకులు, అలీ శంకర్ ఆలయ ఇన్స్పెక్టర్ సంకపల్లి పవన్ ,ఈవో సిసి ఎడ్ల శివ సాయి తదితరులు ఉన్నారు.



# లంగా ఓణిలో శ్రీముఖి అందాలు

శ్రీముఖి దక్షిణ భారత వినోద పరిశ్రమలో ప్రియమైన యాంకర్ మరియు నటి. టెలివిజన్ మరియు చలనచిత్రాలలో ఆమె డైనమిక్ ఉనికి ఆమెకు విస్తృతమైన ప్రశంసలను అందుకుంది. శ్రీముఖి తన నటనా ప్రతిభతో పాటు తన అసాధారణ మైన ఫ్యాషన్ సెన్స్‌తో తరచుగా అలలు చేస్తుంది. ఆమె సోషల్ మీడియాలో తన అభిమానులతో చురుకుగా పాల్గొంటుంది, వివిధ ఫోటోషూట్‌ల నుండి తన అద్భుతమైన దుస్తులను పంచుకుంటుంది. ఆమె ఇటీవలి ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లలో ఒకటి ఫ్యాషన్ పట్ల ఆమెకున్న అభిరుచిని ఖచ్చితంగా తెలియజేస్తుంది. ఫోటోలో శ్రీముఖి స్టైలిష్ కాంబినేషన్‌లో పింక్ కలర్ సైజ్ షర్ట్‌తో పాటు డిస్ట్రెస్డ్ డెనిమ్ జీన్స్‌తో ఉంది. ఈ దుస్తులను కార్సెట్-స్టైల్ స్కై-బ్లూ బెల్ట్‌తో ఎలివేట్ చేయబడింది, అది ఆమె నడుముని చింపి సమిష్టికి చక్కని మరియు నిర్మాణాత్మక రూపాన్ని ఇస్తుంది. శ్రీముఖి సోషల్ మీడియా ఉనికి ఫ్యాషన్‌కు మించి విస్తరించింది. ఆమె ఇటీవల ప్రముఖ సింగింగ్ పోటీ సూపర్ సింగర్ తెలుగులో హోస్ట్ చేయబడింది, అక్కడ ప్రవస్తి విజేతగా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవితో కలిసి భోలా శంకర్‌లో ఆమె చేసిన పాత్ర బాక్సాఫీస్ వద్ద ఫర్వాలేదనిపించినప్పటికీ, ఆమె ప్రజాదరణ తగ్గలేదు.